
UNIVERSAL
LIBRARY
OU_204553
UNIVERSAL
LIBRARY




పజ్ఝల కాళిదాసు

అన్నిహక్కులూ
కాళిదాసువి

రచన ; 1936
ప్రథమ ముద్రణ ; మే, 1937
ద్వితీయ ముద్రణ ; డిశంబర్, 1951

ప్రతి వెల
రూపాయిన్నర

భాషాప్రవీణ ప్రవేశపరీక్షకు పఠనీయముగా
"భిక్షావతి" ని నియమించిన ఆంధ్ర విశ్వ కళా
పరిషత్తు వారికి నాకృతజ్ఞత.

— వజ్ఝల కాళిదాసు.

ప్రతులకు

వజ్ఝల కాళిదాసు

ప్రవాసి సంపాదకుడు

జంషెడ్‌పూర్.

( బీహార్ )

---

ముద్రణ

మోడల్ స్టేషనరీ అండ్ ప్రింటింగ్ వర్క్సు

సాక్చి — జంషెడ్‌పూర్.

# భిక్షావతి. ౧.

ఆకలి మంట నాకడుపు టాచుల దాటి దహించు నేమియున్
జేకురదాయెఁ; జల్లనగు చేతులనొక్కఫలమ్ము, యేదియో
యేకరుణైకమూర్తియును నీయఁగఁజాలఁడె? క్షున్నివారణో
చ్ఛ్రేకమె జన్మసిద్ధియనుచున్ విలపించెను దీనురాలికిన్.

కడుపునఁగన్న యొక్క పసికందు క్షుధాగ్ని సహస్రకీలలన్
బడి, కొనయూర్పుతోఁ దెలుపు వాడిన నెత్తురులేని మోముపై
ముడుతలతోడఁ గన్నుఁగవ మూఁగగఁ బెక్కు నశ్రుమాలికల్
జడిగొననుండె, నేకడుపు చల్లని తల్లియు బ్రేమ చూపదో!.

ఈ పసికూన ప్రాణముల నిచ్చినవారలుగా, మదీయ సం
తాపమయాంధ జీవిత సుధాకరమూర్తులుగాఁ దలంతు, మీ
రోపినయంత యింత యిడఁడో యి మహాత్ములు, పూర్వజన్మదు
శ్శాపవశమ్మునన్ గరము సాచుచు వేడెను బిచ్చకత్తెకన్.

వెలుతురులోనఁ గన్నులను విప్పిననాఁడె నశించెఁదండ్రి. యా
పరిశయము నాఁడుగాఁ బుడమిపైఁగల యాశలవెల్లఁ బూర్తిగా
దళితములయ్యె; నెన్నడును తారలురాని యనంతరాత్రిగా
నిలుచును భావి మాయెనట, స్నిగ్ధమతుల్ గరుణింపుడీమనమున్.

తిరియుచు వీధివీధులఁ బ్రతిక్షణమున్ నడిరేయిదాక నె
వ్వారయిన నింతయన్నమును వైచెదరేమొ యటంచుఁ, గానియా
తురపడు నన్నుజాలికనుదోయిఁ గనుంగొనువారె లేరు — ఏ
కరణి శమించు నాకడుపుఁ గాల్చుక్షుధాగ్ని సహస్రకీలికల్.

మునుపను నాదరింప మెటు పోవగ నెంచిననాకు నియ్యెడన్
దినుటకుఁ బిండి, నిల్చుటకు నీడ, ధరింపఁగ బట్టలేవు; నా
యనుకొన నొక్క-యీశిశువె యంతయుఁగాఁ దపివోవునాకు నే
జననియుఁ బెట్టెడన్నము నొసంగఁగఁ జాలదొ సత్కృపాత్ములై.

అలదురు దానినా పిడికెడన్నము చాలక చావునోటిలో
పలఁ బడిపోవునాడు పసిపాపనిఁ జూచి, కరాళరాత్రిగాఁ
దలపుల కందునాడు భవితవ్యమునెంచి వ్యధన్ వహింతునా —
విలవిలవోవుమమ్ముఁ గనిపెంచిన యే యమయైఁ జూచెదో!

రేవగలాసమాయెఁగ, దరిద్రకరమ్మది చాచినట్లు మో
డై వివశమ్ము కావలయు నంతియె, బీదయెలుంగు శూన్యమై
పోవలె నింతె కాని యెటుపోయిన నెంతని మొఱ్ఱవెట్టినన్—
ఈ వెలి వడ్డజీవిత మొకించుక జాలిఁ గరంచఁజాలునా?

కాలమహోరగమ్ము నురగల్ వెలిగ్రక్కుచు, రెండు రెండుగాఁ
జీలిన నాలుకల్ - వెలుగుఁ జీకటిగా మెలివెట్టి మాదు ప్రా
ణాల గ్రసించుచున్నది క్షణక్షణ మూసలు మారిపోవఁగా;
జాలి, సుధాన్నమేకసపు చల్లని తల్లియు నీయఁజాలదో.

వైభవభోగముల్ కనులపైఁ దెరఁ గప్పిన వేళ నెన్నఁడో
యేభవమందొ నావలెనె యేడ్చినవారికి నీయకుంటినో
యీభవమందు నాకలికి నింతని కుందుచునుంటి; భావిపూ
ర్వోభయకాల పిజ్జులకు నూహలకందను దరిద్రముక్కఫల్.

ఆఁగద పిచ్చిలి. ప పిన్నయుంబున వేఁడెద నా యెలుంగు ని
మ్మున్ గరగింప జాలదొకో— మూఁడదినమ్ములు క్షుత్తుకన్నలో
నంగనుపింప, శుష్కవదనంబున నారట మానరించఁగాఁ
గుంగిన చిన్నబిడ్డఁ గనుగొంచు కృపాకలితైక మూర్తివై.

తికమకలాడు సంగములు తిండికినై యడియాఁసకానికో
రిక నశియించు ప్రాణులు దరిద్రతమోంగణ వీధినుండి వే
డుకొనుచున్న వారలు కడుంగడు దీనముగాఁగ, మమ్ముఁజూ
చి కరుణతోడ నేదో దయసేయుడి యాకలి తీర్చుకొంటకున్.

దళితాశా కుసుమమ్ము, లాతపవిదగ్ధ ప్రేమ భావాంకుర
మ్ములు, వాతాహత సౌఖ్యపత్రములునై భూకంపకల్లోల ఘో
షల దారిద్ర్యమునిండి నా బ్రతుకు వృక్షంబల్లనన్ గూలె, నే
ప్రళయంబోయిక నేల, నారకగతుల్ ప్రత్యక్షమీభూమినే.

కడుపును భగ్గుభగ్గుమని కాల్చుచునున్నవి మంట లెట్లుగా
నడగును, భావిభూతనిశితాకృతి చూపులనుండి యేగతిన్
దుడుచుకపోవుఁ, గంటకతతుల్ తెగనిండిన జీవితమ్మునన్
విడివడు టెట్టులన్ రుచుల నింపుమనోజ్ఞతరప్రసూనముల్.

పరుషమ్ముల్ వచియింతు రేమిటికిఁ, గోపస్ఫూర్తి కళ్లెఱ్ఱసే
తురదేలా, నవమందహాస చకితోత్ఫుల్లమ్ములౌ కన్నులా
కరణిన్ ద్రిప్పెద రేల, మాకడుపులోఁ గార్చిచ్చుగా రేగు దు
ర్భరమౌ క్షుత్తునుఁ బెట్టుమా మొరలు చేరవేలేద మీకర్ణముల్

రెక్కలు లేని పక్షులు భరింపఁగఁ జాలని గాలితాకునన్
దిక్కులు గానకుండెడిగతిన్ గడుపున్ దహియించు నాకటన్
జొక్కుచు నాసవెట్టుకొనుచున్ విలపించుచు నున్నయట్టి మ
మ్మొక్కటి కమ్మునిండఁ గని ప్రాణములన్ దయచేయుఁడీ ప్రభుల్.

అసువులు తాళలేవు తుదియాకలియే యిదియేమొ, యింత వె
క్కసమగు హీనజన్మమును గాంచుటకేభవ పాపముద్రనో;
విసమును మ్రింగి ప్రాణములు వీడుదు మన్నను, లేతగ్రుడ్డు నా
నిసువు, భరింపలేదు జననీ ప్రణయమ్మొడబాటు మాటనే.

బ్రదుకు పిడాలలోఁ దిరుగు పాంథుల మేమిటఁ, గానిమాకుఁదో
చదు మృగతృష్ణయేనియును సాతసమున్ క్షణమైనఁబొందగా;
ఎదురుగ దీర్ఘనిత్యమొకటే పెనుభూతము నోరువిచ్చి మ
మ్మొఁ దినుటకోయనన్; తనుగఁబోవ్రసుఁడీ దురదృష్టమత్కథల్.

నావిధి యొక్కటే బ్రతుకునన్ ననునిల్పుచు నున్నదైవ నా
శావధి నాకునయ్యెదె, సుఖాంతముగాఁ బరిణామమొందఁగా
దేవుని వేడుకొందును ప్రతిక్షణమున్ "ఇకెందు నాచిరం
జీవిని పెద్దసేసి మరణింపఁగ నీయుమున" న్నటంచెదన్.

కెవ్వుమటంచు నానిసువు కేకలు వీనులయందు సోకఁగా
నవ్వ్యధినిల్పుఁ బ్రాణము, లొకించుక జాలివహించి యాయకో
యెవ్వరు నొక్క-కానియు. నదేపది వేలుగ, మృత్యుదృష్టిదా
దవ్వుల నున్నవారి కమృతమ్ము నొసంగిన రీతి నొందెడున్.

కాలము గ్రసన్ దిరుగుఁగాని క్షణమ్ము యుగమ్ముపోలికన్
గ్రాలుచుఁదోచు మాకడుపుఁ గాల్చుచు నాకలిచిచ్చు రేఁగు నీ
వేళఁ; బ్రపంచమెల్లఁ బదవీచ్యుతి బొంది త్వాగన్ గభీర పా
తాళము జేరుచుండెడు విధంబునఁ దోచుచున్న ద్వియ్యెడన్.

ఇంతగ నేశ్చు మామొరల నెవ్వరు వీనులఁ జేర్చరేల, యా
వంతయు జాలి చూపులనయైనఁ జూడరదేల, చూచినన్
స్వాంతము రాయిచేసుకొనినట్లుగఁ బోయెదరేల — జేనయా
గొంతుకకోత లోకమునకున్ వెనుకన్ గరుణాలవాంకమున్.

మీరు మహానుభావులను మీసడమండిన గ్రోసలందు మా
తీరునఁ బొట్టచేతఁగొను దీనులు పాదయుగ్నైన నిల్చగా
లేరు, నభఃపథంబున వెలింగెడి చుక్కలుమీరు, మేమధో
నారకగర్భజీవుల మఁట మరిమాగతి యేమిచెప్పుదుమా.

జీవితమెల్ల భగ్నమయి చీఁకటి పాలయి పోయినట్టి భి
క్షావతినైన యాయబల సాచిన యాకలి చేయి శూన్యమే
ప్రోవులు సేసె; జాలితలఁపుల్ కదలించెడు నామెయేడ్పు శూ
న్యావసథమ్ముఁ జొచ్చినది, యామెకు సర్వము నిక శూన్యమే

ఆభిక్షావతి పొట్టచేతఁగొని హా! హా! యంచు జ్వాలాక్షుధా
క్షోభాకంపిత మూర్తియై కరుణగన్ జోహారులన్ జేయ నా
శాభావంబునఁ, జూచరెవ్వరును, విశ్వమ్మెల్ల కాఠిన్య కాం
క్షాభూయిష్ఠమొ లేక జాలివశశైత్యమ్మైన లేదో భువిన్.

వెలుగున్ జీవము లేకమై వెలయు నావేశన్ రహస్యమ్ముగాఁ
గలపోతల్ గనిపించుఁ గష్టసుఖశాదృశ్యమ్ముగాఁ, గానియా
శిలనీలాంచనిశీథినీపటలి యావిర్భావమున్ జెందె యే
వెలుగున్ లేకనుఁ జేగనీయక భువిన్ నిద్రానువున్ జెందనో!

ఆనమ్రిసంజవేళ నరుణారుణ కాంతులు పశ్చిమాంబునన్
బ్రాముకొనన్ గరాళమగు రాతిరి రక్కసి నోటియాగు నీ
భూమిపడన్ బ్రసవించిన నవోష్ణపు నెత్తురుధారలంచు నే
నోమలి సంధ్యఁ బోలికలె యూహలనుండిన వామమొయ్యెడన్.

దారిద్ర్యాసుర ఘోరదంష్ట్రిలనఁగాఁ దారల్ నభోవీధి వి
ప్పారెన్, వైద్యుతదీపపాళి త్రిదివాశాంతంబులే వెల్గఁగా
బారుల్ బారులుగాఁ వెలింగినవి విభ్రాజోజ్జ్వలత్ చంచలా
కారస్ఫూర్తి, శివాలయాన మొరసెన్ ఘంటారవాంకారముల్.

ఆఘుప్రాంతమునందు సర్వమును నూహాతీతమైతోఁచి యే
దో ఘోషన్ వెలిగ్రక్కుచుండెఁ, బురవీధుల్ చిత్రచిత్రాకృతి
శ్రీఘట్టమ్ములు వోలెనుండె ఘటనాసృష్టిప్రకారమ్ము — అం
దా ఘంటారవ మొక్కటే మొరసెఁ బ్రత్యాసన్నమై యానొకన్.

ఆ శివాలయ్యు ఘంటారవాంతరముం
నాత్మకస్ మాంత్రమందు నాహ్వానమేమి
యిమిడియున్నదో, యాశయో యేమొకాని
యానెపదము లు నడచెఁ దమంత నటకు.

# భిక్షావతి. ౨.

గంభీరంబులు, పూర్వవైభవ
కళాఖండంబు, లాశ్చర్యసం
రంభద్యోతకముల్, శిలామయము,
రార్యావర్త శిల్పప్రభా
జృంభచ్ఛ్రీఘటనా ప్రదేశములు,
ప్రాచీనోరు దేవాలయ
స్తంభంబుల్ గనిపించె వత్సర
సహస్రప్రాయ నిక్షేపముల్.

గ్రావాకల్పిత కుడ్యము
లావిద్ధ పురాణ సత్కథాంచిత బహుచి
త్రావిష్కృతముల్, శిల్పక
ళావివృతమ్ములు, పురావిలాసస్ఫుటముల్ .

మలకన్న వలపుకోర్కులు నిండగాఁగొండ
యొండలం దిరుగాడి సట్టికతలు,
ముక్కంటికోపానఁ బూవిలుకాఁడు చ
య్యననింత బూడిదయైన కతలు,
జడలోన మిన్నేటి వడినెల్ల పులితోలు
దాల్పునిలిపిన యందాలకతలు,
వెలదివేసముఁ బూని వెన్నుండు జడదారి
వలపుతలంపు దొంగిలినకతలు,

కారుచీఁకటిరేయిఁ జుక్కలవి నవ్వఁ
బుర్రెలన్దాల్చి సంతసమున మునింగి
శివుడు ప్రళయతాండవమును చేయుకతలు
చిత్రముగ రాతిగోడలఁ జెక్కఁబడియె .

క్షీరసాగరములో శ్రీసతీసహితుండై
పవ్వళించిన లోకపాలకుండు,

యమునాతటంబుపై యదుబాలికాహాస
లీలలందేలు గోపాలకుండు,

దండకాటవిని సీతాదేవితోఁ బర్ణ
శాలనుండిన రామచంద్రమూర్తి,

సుక్షేమమ్మగు సతీ సుతులవీడుచుఁగొండె
రాయిచేసుకొను సర్వజ్ఞమూర్తి,

ఏయావిశాలకుడ్యమ్ములయందుఁ జిత్ర
ములుగ, జీవకళాపూర్ణములుగ, శిల్ప
జీవములుగ హైందవ యశశ్చిహ్నములుగ
సక్కమ్ముఁగొల్పు రీతులఁ జెక్కఁబడిరి.

ఏయావన మనోజ్ఞపూర్ణావయవ సహితలు
భావభంగిమాప్రణయ విభ్రమవిలాస
లప్సరః కామినీ స్వరూపాంచితలగు
సంగనల నగ్నచిత్రము లందఁగలవు.

ఏశకమందు నెవ్వాఁడవి
సృష్టియొనర్చెనో, వానికీర్తి యా
శాశలఁజేర శాశ్వతములై
యవి కన్పడెఁ జూచువార లా
వేళిత చిత్తులై కరము
విభ్రమముం గనగోపురమ్ము లా
కాశముఁ జేరఁ బోవునటుగాఁ
గనిపించె మహోన్నతమ్ములై.

కన్నుల భక్తిసంభ్రమము
గాఢముగా, హృదయాస వాగతీ
తోన్నత భావముల్ వొడమ,
నూహలవేరుస్మృతుల్ నశింప సం
పన్నులు బీదలందరు
సమానముగా నడయాడనైన యా
తెన్నున నామెయొక్కతెయె
దేవునిప్రేమకుఁ బాత్రకాదొకో !

సలిలాసముగఁ బోవు యువకుం డొకం డామె
నా పాదమస్తక మరసి పోవు,

వడిబట్టలన్ గట్టి నడుచువాఁ డొకఁ డామెఁ
జూచినయంతఁ గన్నుమిన్ను లేచుఁ,

బూటుపాదమ్మున్ గొని పోవువాఁ డొకఁ డామెఁ
గనినంత నెక వెక మనుచు నవ్వు.

విశ్వ స్తమయోనె నివేదితాస్తువుల్
దెచ్చుచు నామోముఁ దిట్టిపోయుఁ,

బాలుచులున్ జిన్నపిల్లలు పకపకనగి
యామెవెనువెనఁ జూడక యరుగువారు—
ఆవి వాలయకుద్యమ్ము లంటుఁగలుగు
శిలలె నీ గుణము సూత్రైనఁ జెమ్మగిలును.

ఎండఁదలో నిమూటు తడఁబడఁ బెదవులఁ
గనుపుఁగాల్చిచ్చు కనుల మెరయుఁ;
దల్లి ప్రాణమునకి తల్లడిల్లుచుమదిఁ,
గఠినలోకమునకుఁ గరుణ లేదొ ?

పువులనుగోసితెచ్చి శివపూజయొనర్చెడు వారలందరున్
ప్రవిమలపుణ్యశాలులొకో, ప్రత్యహమాలయ సీమకేఁగుమా
నవులు పవిత్రులా, సతమునైష్ఠిక కర్మలజేయువారు భ
క్తవరుల, మానుషప్రథమ ధర్మము జాలియె లేకపోయినన్.

శిలకా సమస్కరించెదరు,
జీవితరాగము సంగ్రహించి యూ
శిలయె మనుష్యశక్తిఁ బరిశీలన
చేయఁగఁజాలకున్నని, వి
హ్వలులయి, భూతనూ
కపటభాషణమోయుచు పాంపొంపు షం
దులుసుమి వీరలందఱును
నాస్తికులే హృదయాంతరంబునన్

ఒక్కరొక్కరెపోనాడుచున్నఁగాని
యాశహృదయాన నెంతో కొట్లాడుచుండ
విసువుచెందక వేమనా బిచ్చకత్తె
యొక్కరికినైన జాలిలేకున్కి యనుచు.

రాతిగుండెల మనుజులు రాతిదేవు
కరుణఁజూరగొందురు పూజఁ, గాని తరుణి
యొకతె కడుపుమాడగ వేడుచుండ జాలిఁ
దలఁప రింత కాఠిన్యంబు కలదె ధరణి !

ఆకఠినత్వమున్ గని నిరాశ యగాధతరమ్ముగాఁగ న
స్తోకవిచారమంతయును దూరమ్ముగాఁ జన "శోకముపెట్టు నీ
లోకమునంతయున్ క్షణములో కబళించిన—" నాచునేవియో
చేకురరాని కోరికల శేషములైనవి యామెకయ్యెడన్.

ఎవరది యామె భావములనెల్ల
    నెఱిఁగిన వారు వారలే
ఉవ్విరుల మీఱు బుగ్గలపయిన్
    జిరునవ్వులు చెంగలింపఁగ
స్వసమ్మోహమాన కరుణా
    కిరణమ్ములు ప్రజ్వరిల్లగాఁ
బుష్పులను పండ్లు నామెకిడఁ
    బోవుచునుండిరి లేతచేతులన్.

చివురుపాదములపైఁ జిన్నారి వెండిము
వ్వలు ముద్దుగా ఘల్లుఘల్లుమనంగ,
మొలత్రాడునన్ వ్రేలుమురిపెంపు బంగారు
బిళ్ల క్రొంబసుపుతో వెలుఁగులీన,
శ్రీకారములఁబోలు చెవులకు నీలాల
లోలకుల్ క్రొత్తయందాలనీయ,
నర్ధచంద్రాకృతి నలరారు నుదుటిపై
నంగారుబొట్టు విన్యాసమమర,

నుంగరాలకురులఁ దాల్చియున్న పూలు
రంగురంగులు, క్రొత్తసౌరభములీన,
నాలుగేండ్లు నిండని పసిబాల యొకతె
వారికడనిల్చెఁ గరుణావతారమనఁగ.

చక్కఁగనైనఁ బల్కుటకుఁ జాలని బాలికయామె, యెంతగా
నక్కటికమ్ము లేఁత హృదయంబునఁ గల్గెనో కాని, పూలుపం
డ్లొక్కటిగాఁగఁ బట్టుకొని "ఊఁ, ఇవిఇంద" యటంచుఁ జేతులన్
మక్కువఁజాచె, నామె కరుణాధనమంతయు నిచ్చునట్లుగన్.

ఆ కరుణాకరమూర్తి యిమనట్టి ఫలమ్ములుఁ బూనఁజూచి చి
త్రాకృతి నిల్చిపోయినది యా కలివేగు దరిద్రురాలు; కా
నీ, కలనేనియుంగను సహింపఁగ జాలని క్రౌర్యమూర్తియై
గా కడగండ్లలోకము సహించు మహాకఠినస్వరూపముల్.

ఇనుపచేతుల నాబాల వెనుకఁద్రొబ్బి
కఠినదుష్టులు గొంపోవ భిక్షవతిని,
"మొల్లిగాచుండి మాట్లాడి పిల్లవస్తు
వుల హరించుచుండా" యని పలికె నొకతె !

ఎంతనాబాల తెలిదప్రపు లతుకఁ గప్పి,
తను యదృష్టవశమ్మున దక్కెఁబిల్ల
యనుచుఁ దలఁచి యాపకుఁ దమ యభిమతుఁ డిడి
బిచ్చకత్తెను నిందించి విడచినాఁడు.

లక్షిప్రసన్నోజ్జ్వలోపవనములన్ గలయూరఁగ నేత్రవారిదే
ద్బేలు సిసిగండ, వెన్నెకనుగొంచుఁ జనెన్ పసిపిల్ల; యిన్నిశో
ర్ద్బేలు సహియించి సందితుపకున్ గడి స్థాణువుగా నిలె సమ్యోకన్
నిలచెను బిచ్చకత్తె సుకణించుచుండెయో సుఖమున్ తలంచుచున్.

విధియొకవింతశక్తి, యరవిచ్చిన పూవుల ధూళి రాల్చు, స
ర్వధనమదాంధులన్ బహుళ భాగ్యపరీతులగా నొనర్చు, మా
నధనులఁ గష్టశూలములనాటు, సమాయకులన్ నిరంతర
వ్యథలకుఁ బాలుసేయును, దురాత్ములకిచ్చు మహోన్నతస్థితుల్.

చీఁకటిరేయిఁ జుక్కలరచించు నదెవ్వఁడు, చంద్రబింబశో
భాకమనీయ రూపమునఁ బ్రామిన దెవ్వఁడు నల్లమచ్చ, మా
ధ్వీకమునందు మైమరచు తీపుల నెవ్వఁడు చేరుచున్. గులా
బీకుసుమమ్మునం దళుకు వెల్గులరంగులు పూయునెవ్వఁడో !

కారుమొయిళ్లనే మెరుపుగ్రాలును, బొగ్గులయందె రత్నముల్
చేరును, కంటకమ్ముల వసించును పువ్వులు, మట్టియందె బం
గారముపుట్టు, వారినిధి గర్భమునన్ జనియించు ముత్యముల్,
క్రూరఫణాగ్రమందు దొరకున్ మణి; సృష్టిగతుల్ విచిత్రముల్

# భిక్షావతి. 3.

వీణియ తీఁగ మీటువలె "బిచ్చము, ఆకలి" యన్న పలుకు పా
షాణమునేన్ గరంమటకుఁ జాలియు, మానవుఁడే కృపాదరి
ద్రాణమనస్కుఁడై తిరుగు దారుణకాలము వచ్చెనంచు, ని
ద్రాణతనున్న లోకమును దాఁటి చరించె నభోంగణమ్మునన్.

ఆకసమ్మునమీఁగ నామూలవెగ్గెడు
తార యెడఁద నేమి తల్లడిల్లెనో
చెమ్మగిలిన కనులఁ జిమ్మచీఁకటిఁ జీల్చు
కొనుచుఁ జూచి జారెఁ గొండ వెనుక.

అదరున్ గుండెలు భీతిచేఁ గరములల్లాడున్ మరుత్ స్పర్శకే,
పదముల్ దొట్రిలుఁ జీఁకటిన్ నడువఁ, గంపంబందు సర్వాంగముల్
మదినారాటము హెచ్చుఁ, గన్నుఁగవ చెమ్మల్ దేరు, దాతృత్వమున్
వెనుకన్ బోయెడు నామెకా పథమునన్ వేర్వేరు భావంబులన్.

చరణములేమొ ముందునకు సాగుచు నుండెను, నాల్క బిచ్చమ
చరచుచునుండెఁ గన్నుఁగవ యంతకు నంతకు దట్టమైన యం
ధరజనిఁ జూచుచుండెను పథమ్మున; కాని మనస్సదెల్ల ని
ద్దురయొడి సొమ్మసిల్లిన సుతున్ విడనాడదు బిచ్చకత్తెకున్.

ఆ సందుగొందులం బడి
యాసలు ప్రిదులంగఁ దిరుగు నామెకు నాఁడే
కాసి' యయిన వెరువకు, సుతు
కోసము తిరుగాడు నంత కోరక త్రోడన్.

పిలచెదరేమొ జాలిగల ప్రేమపుఁదల్లు లదెవ్వరైన నా
చలనట లెక్కసేయకయె "అన్నము, బిచ్చము, సొమ్మసిల్లె నా
కలికి భరించలేక పసికందు, కనుంగొనుఁ" డంచు వేయినా
ల్కల విలపించె నాయబల గాటపు రాతిరి గుండ్రపిలఁగన్.

పురమదంతయు నిద్దుర మునుగుచుంట
నచట నచటఁ దిరుగు వరాహముల ఘుర్ఘు
రముల, చలికాగలేక దూరమున జంబు
కములు కూయుట, నామెకుఁ గలిగె భయము.

తూరుపు దిక్కునన్ శశిగతుల్ చిరువెల్గులు వోలెఁ దోఁచె గం
భీర నిశావగుంఠనము వీడఁగఁ దీయుచు మెల్లమెల్లగా;
నారెను దీపముల్ మెరపులట్లుగ గప్పున, నామెకండ్లకున్
ఘోరతరాంధకారమును గూర్చుచు నొక్కక్షణమ్ముమాత్రమే.

ఆ క్షణమందు బుద్ధిగతి కందని దేహో భయంబు పుట్టఁగా
వీక్షణమాలికల్ పథము వెన్కకుఁ ద్రిప్పి కుమారుఁ బ్రేమసం
గక్షణ కన్కసందదిమి, భ్రాంతి యటంచు యథాగతిన్, మనః
ప్రేక్షణ చంచలత్వములు వీడఁగ నాయమ ముందుగాఁ జనెన్.

ఆ పథము పంకమయము, శూన్యంబు, పగలె
పాము వడిన యాదారిలోఁ బాదములిడఁ
బ్రజలు వెరతురు, కేవలభాగ్యశాలు
లైన వారికి సద మూఢనైనరోఁత.

అతిదరిద్ర దేవి కతినాంక సీమ,
ఘోర దురదృష్ట మోహినీ కుటిల చుంబ
నముల, లక్ష్మీకుపిత దృష్టులగును, నవయు
పుడమి బిడ్డల కాపిధి పుట్టినిల్లు !

రాచబాటల, మధుర సౌరభము జల్లు
పూల తోటలలో, సౌధముల వసించు
వారి కందని మొర బీదవారి చెవులఁ
బడునె? చూరఁగొనునె యన్నమిడెను జాలి?

అంతట నెవ్వరో పిలిచినట్లుగఁ దోఁచ ధ్వనిన్ గ్రహించి యా
ప్రాంతముఁ జేర మెల్లమెలఁ బాదములీడ్చుచుఁ బోయెనామె యే
కాంతముగా హృదంతరము నందలి భావము లొక్క మారుగా
దొంతరలై విషాదపు శ్రుతుల్ వినిపించిన వామెకయ్యెడన్.

చీఁకటిలోన దట్టమగు చీఁకటి పోతఁగ బోసినట్లుగా
నాకృతి ఘోరమై వికటమై కనిపింప; గఠోర కర్కశం
బై కఠినాట్టహాసము భయంకరమై వినిపింప; నిల్చె మా
ధ్వీక రసప్రమత్తుఁడొక భీకరమూర్తి కృపాదరిద్రుఁడై.

ఆ నృశంస స్వరూపుఁ గన్నంత నామె
యెడఁద కదలిక యొక క్షణమే నిలచెను;
పీడకల గనినట్లుగాఁ బిల్లఁడొక్క-
పెట్టుగా నేడ్చెఁ దల్లిని బిగ్గ బట్టి.

ఇనుప చేతుల తోడ నాదనుజుఁ డామెఁ
బట్టుకొన వచ్చెఁ గనులలో వాంఛ మెరయఁ,
దళుకు లేవెలుంగుల నీను కలికి చుక్కఁ
గ్రమ్మివేయు వినీల మేఘమ్ము వోలె !

ఆమె కనుల నాసమయంబు నందు నిలచి
యున్న బాష్పకణమ్మారి యుదధి గర్భ
గత మహా బాడబానలా ఖాండ చండ
దీప్త రేఖ వెలింగె నుద్రేక వశత !

ఆవేగంబున మించి భావతతి యుల్లాడంగఁ గోపోద్ధతం
బై వక్షంబు చలింప ధీరమతియై యాభీల పాపౌఘ శి
క్షా వైయాత్య విశేష కాళినలె భిక్షాపాత్రతోఁ గొట్టెఁ బూ
ర్ణావేశంబున నామె నాని శిరమం దాత్మావ నోత్సుక్యయై.

ఆత్మ శక్తికి రాక్షసంబైన శక్తి
నిలువఁ గల్గునె; వెలుగు వెన్నెలల రాత్రిఁ
జీకటులు గనిపించునే? చిత్తశుద్ధి
బిచ్చకత్తెకు నొసఁగె సవేద్యశక్తి.

వెండి చాయలు పుడమిపై వెల్లివిరియఁ
దూర్పు దిక్కునఁ జంద్రుఁడు తొంగి చూచె
నబల శక్తికి దేవత లభినుతించి
పంపి యున్నట్టి బంగరు పతక మనఁగ.

దూరమునఁగల పువ్వుల తోఁట నుండి
సుమ పరిమళ మరుదంకురములు వీచె;
విపుల నీలతరాకాశ వీధినుండి
చిన్న నవ్వులఁ జుక్క లాశీర్వదించె !

ఏ యతిలోకశక్తి భరియించును లోకము, సృష్టిచేయు నే
చేయి మనుష్యులందరును చేసెడు వానికి సాక్షి లేకనుల్,
పాయనిశక్తి సర్వమును పాలన జేసెడునేది; యన్నియున్
మాయఁగ జేయునేది; యది మానవ ధర్మము దృష్టమంతటన్.

నభోవనములను
ఏకముగఁ జేయు చీఁకటి నినుమడింపఁ
జేయు చుండెను పర్వతశ్రేణి వోలె
నలుముకొని వచ్చు కాల నీలాంబుదములు.

ఆకాశంబున దిక్కులన్ బుడమియుఁ
నంభోనిధిన్ గ్రమ్మెసూ
చీ కోట్లంచల భేద్య గాఢతమములు
రాశీభూత ఘోరతాకృతుల్
శ్రీసంధ్య క్రమప్రదమ్ములు సిరా
సీనుంశినీ నైశికా
నీకంబుల్ బహుళాంధకార సమితుల్
నీహార నీరంధ్రముల్.

అంబుదంబులు గజ సమూహంబు గాఁగ
దళుకు మెరుపులు మెరుఁగు దంతములుగాఁగ
నశనిపాతముల్ ఘీంకృతులై యెసంగ
నింగి తోఁచెను గజ యుద్ధరంగ మనఁగ.

ఆ రేయిన్ గనుబంత గహ్వరములం
దావిర్భవంబంది, నీ
హారాద్రిస్థిత శైత్యపూరితములై
యాభీలతన్ వీచె దు
ర్వారోదగ్ర తరావిలంబిత మహా
ప్రస్థాన నిష్ఠ్యూత సా
ధారామాంచల వృక్షమూలసములు
రంహాశ్శక్తి వాతూలముల్.

చామీకర కాంతి యుత
ద్యోమణ్యంశు శకల తటి దుజ్జ్వలములు రే
ఖామాత్ర క్షణదీప్తి క
ళా మోహనరూప చంచలా తతి మెరసెన్.

వాతోద్ధూత వియత్పథాగత మహాంభఃపూరి తానేక జీ
మూతోరు భ్రమణ ప్రభూత చపలాభ్రూభంగవిక్షేప సం
భూతాగ్న్యుజ్జ్వల మాలికా నికర సంపూర్ణోగ్రముల్ మ్రోగె ని
ర్ఘాతమ్ముల్ ప్రకృతిప్రపంచ కుపితాఖండైక నిర్హ్రాదముల్.

ప్రళయ కరాళదంష్ట్రికల రాపిడిఁ బుట్టి, మహాబిలోద్గత
మ్ములయి తటిల్లతా స్తనిత భూరి మహారవ పూరితమ్ములై
కలియుగ భీషణాంత లయకాల పురాగత ఘోరలాంఛన
మ్ములయి ధ్వనించె చండతరముల్ బహుళాశని పాత జాలముల్

కకుబంత స్థిత సంతతం
గ కృతోద్ఘోషకృతులో, యంధకారాసుర భూ
రికఠోర హాసములో శివు
నకు భూషణము లిడు జయవచనంబులో సింహగుల్.

ఒకమొఱపు జిగ్గుమనినంతఁ జకిత యైన
రాత్రిరాక్షసి మఱియు నీరంధ్రమైన
నలుపు ఛాయలఁ దేరు; శూన్యమ్ములైన
దశదిశల్ ఘెల్లుమనును శతఘ్నులట్లు.

ఆకసమ్ము చిల్లులు పడినట్లు గంగ
ధారలై నేలఁ బడుచుండె భోరుమనుచు;
పథములన్ నీరు కదునిండి పాయ్యలైన
యొక మహాప్రవాహము వోలె నొప్పుచుండె.

ఆ శివరాత్రివేళ శివుఁడాడెడి తాండవకేళి నిస్తులా
వేశభరంబునన్ జడలువీడినవేమొ, యనంతమైన యా
కాశమునిండి పెల్లుబికి క్ష్మాతలమంతయు ముంచివైచె గం
గా శతభంగమాలిక లఖండతరమ్ముగ నేకధారగా!

ఆ తుపానుగాలి కఖిల ప్రపంచము
మల్లలాడిపోయె; వ్రేళ్లు కదలి
పోయి వృక్షములు సమూలంబుగా నేలఁ
గూలె; సర్వజీవకోటి బెగడె.

విరుచుకొని వచ్చు నామహా వృష్టి యందుఁ
బుడమి యొక చిన్న పడవయై మునిఁగి పోవు
నట్లుగాఁ దోఁచె; సంద్రములన్ని యేక
మైనగతిఁ బుట్టె భీకరమైన గోల.

వర్ణితంబైన యింత తుపాను లోక
మంద రనుభవించుట లేదు; అన్నమింత
కొరతపడి మృత్యువదన గహ్వరము సొరుఁ
బడు సుతుఁగను భిక్షావతి యెడఁద తప్ప !

తన రక్తము, తన ప్రాణము,
తన చనిన సుఖమ్ములను ప్రధానాంకమ్మున్
తన సర్వస్వమ్మునుకొను
తనయునకై తల్లి యెంత తల్లడపడునో !

వాయుహతిన్ బయోధి శతభంగములై బహుళారవమ్ములన్
జేయును; మాతృచిత్తమునఁ జిచ్చులు రేపును చావు నోటికిన్
బోయెడు బిడ్డ — తల్లి వలపుందనుకంబు మహాగభీర, మా
తీయఁదనమ్మునన్ విసము తేలియ సాపదలన్ గ్రహించుఁగా !

కాంచి కరవైన యొక భిచ్చకత్తెయైన
రాజ రాజాధిరాజ శిరః కిరీట
రచిత మణిమండిత పదయౌ రాజ్ఞియైన
తల్లి వలపొక్కటేకదే తనయుఁ గాదె !

ఆ పసికూన తల్లి హృదయమ్మున రేగెడు మంటగాని, సం
తాపముగాని, క్రమ్ముకొను దారుణమైన తుపానుగాని, యూ
హోపని చింతఁగాని యెటులూహయొనర్పఁగఁజాలు, మృత్యు పా
శాపహృతమ్ము జీవితవిహారము లేదు తదాగ భంగులన్.

అరవిరిఁ ద్రొంచి హాయి హృదయమ్మున కద్దను మానవుండు ని
ష్ఠురముగ; తల్లిప్రాణమును శోకదవానలమందుఁ గాల్చుచున్
జిరుత కుమారునిన్ విగతజీవుని చేయు నగోచరమ్ములౌ
కరములు; హత్యయే ప్రథమ కారణమౌనొ విలాసకేళికిన్.

ప్రకృతి యదృష్టశక్తిఁ దెలుపన్ బువ్వు రేకుల నూరు తేనెపా
నకముల నెంతునా, త్రిభువనంబుల నిండు వెలుంగు నెంతునా,
సకల చరాచరాత్మక విశాలహృదంతర శక్తి నెంతునా.
యకట యశేష బాల్యమరణాదులనే యొడఁగన్ దలఁతునా.

# భిక్షావతి. ౫.

ఆకలి...అబ్బ! ఆ పలుకు నందలి
యర్థ మెఱుంగ శక్యమే—
చీఁకటి గర్భ కోశమునఁ,
జిచ్చు శరీరమునందు, నాత్మనున్
శోకము, దుష్టచింతలకుఁ జోటగు,
నావినీతికిఁ బుట్టుగొమ్మ, స్వా
ర్థాకృతి, ప్రేమయేనియును
సంగఁ గనంబడెఁ జాల గింతయున్.

చచ్చినవారు రారది నిజమ్మయినన్ హృదయమ్ములోపలన్
జిచ్చులు వెట్టు సంగతులు జీవిత మంతయు నీడ పోలికన్
వచ్చును వెంట నెంత ధనవంతుల కైనను; బీదలైనఁ బై
పెచ్చు క్షుధాగ్నికీల లొదవించు భయానక యాతనా తతుల్.

మాతృ దేవికి సర్వ సంపదలు కూడ
శిశువె, యా ప్రేమ ధనమె నశించె నేని
ఆమెకున్ వాంఛలెల్ల శూన్యంబు లగును;
కాని, యాకలి చిచ్చు కాంక్షలను పెంచు.

వారము రోజులు నిద్రా
హారమ్ములు లేక రజని నైనం బ్రతుకులోఁ
దీరని దుఃఖముఁ, బెల్లగు
నారాటము, బిచ్చకత్తె నవశ మొనర్చెన్.

అంత కంతకు నవశమ్ములైన యంగ
ములను శోకముద్రలు వీడి పోవ నెట్లొ
కడుపు దహియించు నాకలి నడచుకొనఁగఁ
గాంక్ష వొడమిన దా బిచ్చకత్తె కదలును.

అగ్గలమ్మగు కోరిక నామె లేచి
ప్రాంతమునఁ గల తోటలోపల వసించు
భాగ్యశాలులు తన శోక భరిత గాథ
విని కరుణఁ జూతురనుకొని వెడలె నటకు.

అది మహాభవనమ్ము, విద్యు దసమాన
కాంతి గోళ దీపితము, నిరంతర ప్ర
మోద విహ్వలిత, మధురో మోహనంబు
లైన సంగీతములు వచ్చె నందునుండి

ఆమోద సంవాసి తానేక సుమపూర్ణ
వల్లీ మతల్లికా వలయితమ్ము
వాతాయన వితాన భాసిత చిత్రను
యమునవనికా విశేషాంచితమ్ము
ఉపల విస్మితా త్యున్నత కుడ్య శి
ల్పమనోజ్ఞ నైపుణ్యాలంకృతమ్ము
సతతవాసిత మంద మరుదంకు రాయాత
పరిమళ మాధురీ సురభితమ్ము

ప్రాంతి సంస్థిత ఘూర్ణిత వారిరాశి
శీకర పరంపరా శీతలీ కృతమ్ము
భోగ భాగ్యాదికములకుఁ బుట్టినిల్లు
కనిన వారల నిల్పునా ఘన భవనము.

ఆ భవన మందు నాఁటి సాయంతనమున
నుత్సవంబేదొ జరుగుచునుండెఁ, జలన
హేతు శకటముల్ బారులై యొసఁగ నచట
నతిథు లెల్లరు ధనవంతు లనుచుఁ జాటు.

ఆశ చివురెత్త, గొంతెత్తి, "అమ్మ, కడుపు
కాలి పోవుచున్న దాకలికిఁ దాళఁ
జాల కున్నదాన నొకింత జాలి దలచి
పెట్టు డింతయన్నం" బని పెట్టెఁ గేక.

ఆ కేక స్వర్గమునఁ గల
లోకాధీశ్వరుని చెవులలో రాయివలెన్
సోకెనొ, యొక్కక్షణమ్మున
నాకాశము నిండె నల్లనగు నంబుదముల్.

ఈ కేక లోన నిమిడిన
యాకలి చీకటులు లోకమాత కనులమొనో
రాకాశశి బింబ మనో
జ్ఞాకారము కళలఁ బాసి నల్లగఁ దోచెన్.

ఆ కేక వెడలి సంతన
స్త్రీకంఠ స్వర మొకటి వచించె, "నెవఁడురా,
చీకాకు, తగిలి వేయుఁడు,
కేకలు వేసెదరు ముష్టికి, సమయ మిదియా."

ఆ యాజ్ఞ వినిన యంత వి
ధేయుండగు సేవకుం డతిరయంబున నొ
త్రోయేచ్చు నామె లక్ష్యము
సేయకయే, యవల కీడిచెన్ గతినుడై.

జానెడు పొట్ట నింపుటకుఁ జాలిన యింత పదార్థమున్ గనన్
దీనత వాడవాడలఁ బ్రతిక్షణమున్ దిరుగాడుచున్న యీ
మానవకోటి యేడుపులు మంగళ వాద్యము లేమొ, భాగ్య భో
గానుభవ ప్రమత్తమగు నట్టి ధనాఢ్యుల జీవకేళికిన్.

"అడవిలోఁ 'నబ్బ' యనిన నెవ్వానికిఁ
గొంతుక ఫో" యటన్న సుతులు నోతె
'అమ్మ' యనిన యామె యాకలి కేకల
కేయును మొగ కృప వహించఁ గలదా?

మానవ కోటికిన్ దెలియు మంచియుఁ జెడ్డయు దైవ సృష్టిలో
మానవుఁ డగ్రగణ్యుఁడను మాటలు స్వాప్నిక గాథ లౌను, వి
జ్ఞానము వృద్ధిపొందినను సర్వ మతంబులు నేకమైన, స్వా
ర్థాన్వృత కాంచనాశ విడనాడని మానవు లుండు నంతకున్.

“మన” యనుమాటలో మెరయు మైత్రియుసోదర భావ మెన్న “నా”
యను నుడియందు నెల్లెసఁగు; నన్నిటఁ గూడను నైకమత్యమే
యొనసిన వేరవేర ధనతృష్ణకుఁ దావెటనుండి వచ్చు, నీ
ధనిక దరిద్రతా బహు విధంబులు నేగతిఁ గల్గు నెన్నఁగన్.

# భిక్షాపతి. ౬.

పుట్టిన నాఁడె పేదరికమున్
గొనితెచ్చిర బీదవారు, మేల్
బట్టల, మెత్తమెత్తనగు
పాన్పుల, బంగరు గజ్జలన్, బువున్
దొట్టెల నూఁగ, హాయిఁ
మలఁగాఁగడి వారలు, పుట్టినప్పుడే
పట్టుకొ వచ్చినారు తమ
భాగ్యము లన్నియుఁ జిత్ర మెన్నఁగన్.

అందరు నేకదైవత దృగంచల దీపిత ధర్మదృష్టిలో
నందిరి జన్మమన్నపలు కారయ సత్యము కాదు, హాయి పెం
పొంద సుఖించునొక్కఁడు, మరొక్కఁడు దైన్యతఁ బొట్టకుఁ గూటికై కా
క్రందనమున్ బొనర్చు, నిది రాక్షస ధర్మమ దైవధర్మమా?

పూవుల వాసనల్ మధురమోహన చంద్రకళా విలాసముల్
తావుల నీనుగాలు లమృతమ్మొలికించు వసంత వేళలన్
గేవల భాగ్యశాలులకె కేళివనమ్ములు కావు; సర్వ సా
మ్యావధి యైన యీ ప్రకృతి నారయ రేటికొ మూర్ఖమానవుల్.

ప్రాణికి గాలి నీరు
తిను వస్తువు లుండినఁ జాలు, దేవుఁడే
వానిని సృష్టి సేసె
తన ప్రాణుల కందరకున్ సమృద్ధిగా;
కాని నరాధముం డెవడొ
కల్పన చేసె ధనంబటంచు, నీ
మానవకోటి స్వార్థ మను
మారణ యంత్రమునన్ నశింపగా.

ఒకడు సుఖంబుగా బ్రతికి యుండుటకున్ దగుదానికిన్ మహా
ధికమగు సంపదల్ కలిగి తింట నురొక్కఁడు చిన్న పొట్ట నిం
పుకొనఁగలేని పేదరికమున్ భరియించుట ఘోర దుష్ట సాం
ఘిక నియమంబు కాని భవ కిల్బిష పుణ్యఫలం బదెట్లగున్.

ఘోరతరమ్ములై వినుటకున్
సహియింపఁగ రానివెన్నో యా
చారము సంఘమున్ దెరల
చాటున సాగుచున్న, వింత యా
హారము లేక కన్నుకలితిపై
యెదియైనను తప్పు చేసినన్
దీరని యిచ్చగాఁ బరిగణింతురు
మా మరదృష్ట సంపదన్.

ఒక జనని గర్భమునఁ బుట్టి యున్నవారె
సోదర ప్రేమ గణియింప కుందు రిపుడు;
ఇట్టిచో విశ్వసౌదర్య మనెడు పలుకె
కేవ లాసత్యముగాఁ బరికింప వలయు.

చుక్కల నవ్వులో వెలయు సొంపులు, వెన్నెల వెల్గులోనఁ బెం
పెక్కిన మాధురుల్. కుసుమ దృష్టుల సాగెడు వాసనల్ సుమీ
యనక్కటికమ్ము. ప్రేమ, నిజ మయ్యది శూన్యములైన యాధరన్
దిక్కు లెఱుంగఁజాలని గతిన్ దిరుగాడెడ మేము నిత్యమున్.

మానము, బుద్ధి, కోరికలు, మావలె మీకునెసగు, సంతయుఁ
గానము హెచ్చుతగ్గులను; కాని ధనమ్మను పెద్దకొండపై
మీ రివసించు తావు, మరి మేము యథఃపథమందు నిత్యముఁ
దీనత వీధులందుఁ బయనింతుము, చాలని పొట్టకూటికై.

మతము, సంఘ మాచారము మాటలందు
నమ్రత, మవినీతి, భేషజ మును నవెల్ల
ముప్పిరిం గొని యున్నవి, ముష్టి కొరకు
పోవు మేము వానికిఁ జీడపురుగులమట !

ధనముగల మీకుఁ గోర్కెలు తగును కాని
బిచ్చగాండ్రము మా కేల; వెలితి యైన
సుఖము మరణమ్ము గోరి మేము మూరగొనగ
వలయు, నాకలియే మాకు బ్రదుకు తెరువు.

కులము, నీతియు ధనములోఁ గలవు కాని
వర్తనమునందు నేమియు బయలు వడదు;
నాగరకత పెల్లైన యీనాఁటి నాగ
మాటలివి, ఛీ, దరిద్రుల మాట లేల?

సభలలోఁ బుస్తకములలో సాటి లేని
విశ్వసోదర భావంబు విప్పి చెప్పి
మమ్ము గనినంత నీ రోతమాట లేల
కడుపు మాడిచి మమ్ముఁ జూప గడఁగ నేల.

జీవుల నందరన్ బాధలఁ జేయుచుఁ బెంచుచుఁ జంపునట్టి యా
దేవుఁడొకండె యున్నయెడ ధీరుఁడు కాఁడొకొ పందయో కృపా
భావవిహీనుఁడో, యసుర వైరుల చేఁబడెనో, మరేమొ, నా
కీ విపరీత దుస్స్థితి గ్రహింపఁగఁ జాలఁ దొకింత యేనియున్.

సుమ సమూళ భరితములై
రమణీయ నోద మందిరములుగాన్ ని
త్యముఁ దిగుగు మీకు సం భా
గ్యము లబ్బినఁ దెలియు మేము గాంచు సుఖంబుల్.

కామ్యముఁ బొంద నీతి బలిగా నొనరింతురు, కాసు కోసమై
గమ్యపథంబు వీడితిరుగన్ వెనుదీయ రొకింత; సంగతిన్
రమ్యతరమ్ములై సకలరక్షణకున్ దగునట్టి శక్తులా
సామ్య పథమ్ములన్ దిరుగఁజాలెద రీ దురదృష్ట మానవుల్.

దుర్భరమైన యీ బ్రతుకు త్రోపుడులన్ బడి తూలి పోవుచో
గర్భదరిద్ర విలయ గాఢతమస్సులఁ గ్రుంగి పోదురో
నిర్భర సంపదున్నతుల నిల్చెదరో వచియింపలేరు, సం
దర్భము లేని యీ విధివిధాన మెఱుంగఁగ లేరు మానవుల్.

తిండికి లేని మాకు వెలి తీయఁదలంచని సంఘమెల్ల మా
గుండెలలోన తీరక యె కూలిన యాకలి కార్చు మంటలన్
మండి నశించు—మా యుసురులన్ బ్రళయమ్ములై పుట్టు నింక నె
న్నండొ వెలుంగు సర్వసుజనస్తుత సర్వసమత్వ చంద్రికల్.

ఆరనిమంటలై కడుపునందలి యాకలి రెచ్చిపోఁగన్
దీరని శోకమై కడుపుతీపులు రంపపుఁగోఁత కోయఁగన్
దారుణ వేదనా విచలితమ్మగు గొంతుక విచ్చుకత్తె గం
భీరముగా వచించె నొకపెట్టున నంతిమ శాపవాక్కులన్.

# భిక్షావతి. ౭.

తూరుపు దిక్కునన్ దొగరు
తోటలు పూయగ వెల్గురేడు వి
ప్పారె, శుభోదయం బని
ధనాఢ్యులు లేచిరి, యీదినంబెటుల్
తీరునటంచు భిక్షువులు
లేచిరి; ఆలయ వీధినుండి ఘం
టారవముల్ బయల్వెడలె
నాఁడొక పర్వమటంచుఁ జాటుచున్.

తూరుపు టెంటిలోఁ దొగరు లేమావి చి
గుళ్ల తోరణములు గూర్చినారు,
పూదోట లోగిలిన్ ముత్తైదువలు మధు
స్వరమునఁ బాటలు పాడినారు,
మిన్ను పందిరికప్పు మీఁద లేవన్నెల
వెలుఁగు దువ్వలువలు విప్పినారు,
గాలిదారుల కేత కప్పురపుం దుమా
రమ్మొకించుక విరజిమ్మినారు.

తమ్మి జవరాలు క్రొత్త యందములు మరయఁ
బ్రియుని గన్గొను నాశుభ వేళయందు;
ఉదయలక్ష్మి వివాహముహూర్త మదియె,
సర్వసాక్షి కనులవిప్పు సమయ మదియె.

వెలుఁగు వెల్లువల్ పుడమిపై విరియుచుండఁ
జీఁకటులు మటుమాయమై చెదరిపోయె;
కాని కొందరి యెదలఁ జీకటులు నిండె,
కొందరి మనస్సులన్ వెలుఁగులు నశించె

ఒక్క చెట్టు కొమ్మలయందె యుద్భవించు
మొగ్గలందు నొక్కటి రాలిపోవు ధూళి,
మరియొకటి విచ్చి కురిపించుఁ బరిమళముల,
జీవిత రహస్య మెట్లు వచింపఁగలము.

పురమాతయుఁ గోలాహల
పరిపూరిత మయ్యె, జనులు పథముల యందున్
దిరుగాడుచు దమపనులన్
నెరవేర్చుకొనుచు నుండ్రి నిత్యము వోలెన్ .

ఎవరి పనుల వారలే మున్గి యుండిరి
యొకరి యుబుసి కొకరి కుండ దెల్ల;
యంత్రముల విధాన నందఱుఁ దమ తమ
పనులఁ జక్కబెట్టుకొనుచు నుండ్రి.

జలధియందుఁ బుట్టి సాగెడు కెరటాలు
వోలె జనులు వచ్చి పోవుచుండ్రి;
పెండ్లివారి యింట వెలసెడు కోలాహ
లమ్మె నిండె పట్టణమ్ము నాఁగ.

తేరంగు మిలమిలల్ వెలిగ్రక్కు చీరలో
బిగువు దేహము క్రొత్త వింతఁ గుఱియ,
అతిసుకుమార పాదాంబుజంబుల నున్న
పాదరక్షలు నవ ప్రభల మెరయ,
చంచల లోచనాబ్జములకు స్వర్ణోప
నయనముల్ క్రొత్త యందములనీయ,
మెడ దిగువకు జారి మించు బంగరు గొలు
సతి దర్శనీయమై యమరుచుండ,

కనక కంకణముల్ ఘల్లుమనుచు మ్రోయ,
పుడమికిన్ దిగి మెరుపు పూబోడు లిట్లు
సాగుచున్నార లనగ బజారు నందు
తిరుగు చుండిరి తరుణులు వెరపులేక.

శరవేగంబునఁ గారులున్ శకటముల్ సైకిళ్లు సాగన్ నిరం
తర భాంభాం, టకుటిక్, కణక్వణన శబ్దంబుల్ బజారంతయున్
మొరసెన్ గొల్లున, నామహారవములో, మూర్ణాళ్లుగాం దిడియే
కరవై పోయిన బిచ్చకత్తె, మొర యేకర్ణంబులన్ జేరునో.

సంస్కార రహిత కేశంబులు విడి పీచు
పోలిక ముఖసీమ ముసుగు గొనఁగ,
అంగంబులన్ గప్ప నైనఁ జాలని చింకి
మురికిబట్ట శరీరమునఁ జెలంగ,
దొరకని తిండి కాతురపడు కన్నుల
లోతుల నీటి కాలువలు నిండ,
కరుణ చేకొనని యాఁకలి బీద కేకలఁ
గంఠస్వరంబు గద్గదిక వోవ,

వచ్చి పోవు వారలఁ జూచి బిచ్చమన్న
మంత్రము జపించుకొనుచు నా మార్గమందుఁ
దొలఁగి చనుచు భిక్షావతి నిలుచుచుండెఁ
దనువుఁ గొనిన దారిద్ర్యావతార మనఁగ.

ఆమె కనులయందు నాఁటి మంటలే
మాతృరాగ మెచట మాటువడెనో;
ఆమె యెడఁద నొక్కటె యూరని కోరిక
కడుపునిండ తిండి దొరకుటెట్లు ?

ఏ మహాదుష్ట కరుణావిహీన సంఘ
మునకుఁ దనకుమారుని గోలుపోయి నదియొ
ఆ కఠిన సంఘమునె యింత యన్న మడుగు
కొనుట విపరీతమని యనుకొనియె నామె.

నిలువలేరా వీరు తళుకు మొఖమలు జ
రీ నిండు జోడు ధరించి కాని,
తిరుగలేరా వీరు శరవేగ వాయు వే
గాంచితం బగు కారుసందు గాని
బ్రతుకలేరా వీరు పంచభక్ష్యపరమా
న్నంబులఁ బొట్టనిండ దిని కాని.
వెలికి రాజాలరా వీరు వన్నియల యం
దాల దువ్వలువలు తాల్చి కాని,

సగముమంది యన్నము లేక చచ్చుచుండఁ
గొందరిటు హాయి నుండుట కూడ నొక్కొ
యనుచు నేవేవో యనుకొనసైన వలను
పడని భావము లామెకుఁ బొడముచుండె.

అపుడు రాచబాట కావలి దెసనుండి
ధర్మమూర్తి యొకఁ డుదారబుద్ధి
"రమ్మ, దీనిఁదీసుకొ" మ్మటంచున్ దీసి
కాణి యొకటి విసరె ఘల్లుమనఁగ.

గొప్పవారికిపది యొక గ్రుడ్డి గవ్వ
బీదవారలకద్దియే వాడికోడు;
దానిచేకొందమన్న సంతసము లోనఁ
గలిగె నామెకుఁ బోయిన బలము చాల !

అది కనురెప్ప పాటునకు నైననుఁ జాలని కాల మానమె యే
యుమాటున వచ్చెనో, వలదహో యని మొదరు గొంతునెత్తి బె
ట్టిదముగఁ గేకవెట్టిరో, పడిన్-కనులన్ మిరుమిట్లు గొల్పన—
ట్టిదయుతేఁ బోయనా శకటయాత్రము జీర్ణ తటాగపాళిపై !

# భిక్షాపతి. ౨.

భిక్షాపాత్రము ముక్క-ముక్కలయి యావిర్భావమున్ జెందెనో
యక్షయ్యం బగునట్టి చుక్కగమియై యాకాశ భాగంబునన్
వీక్షింపన్ బ్రతిరాత్రియున్ బుడమిపై వేచోటులన్ సాగు ని
ర్దాక్షిణ్యాత్మక సంపదంధుల మహా దాస్యాధికారంబులన్.

కాటుకపూత, రాతిరి మొగంబునఁ బూసియు, వెండి వెల్గులన్
మీటెడు చుక్క-తేల యట నింపెనొ దేవుఁడు, జీవితమ్ములో
గాటపు దుఃఖమే కనులఁ గట్టుచునుండ వసించువారికే
నాఁటికినేన్ సుఖంబులు కనంబడ సంచునుఁ జాట నెంచియో ?

మిన్నులు ప్రాంకుచోటఁ జిరుమిన్కులు తోఁచియుఁ దోఁచనట్లుగా
నున్నది యొక్క-చుక్క నులియున్ జిరుగాలికె యున్నయట్లు, లే
వన్నెలు సు తనూంత తడబాటుగున ట్లగుపించు, నింతలో
నున్నది లేదటంచు నెదియో యనుమానమె చూచువారికిన్.

ఎవరద సుప్రసన్న తరళేక్షణ పంక్తుల దిక్కు లన్నియున్
ధవళముగా నొనర్పు తెలితార, నిలింప విలాసినీ స్మిత
చ్ఛవివలెఁ, బారిజాత సుమసంపద వోలెఁ దటిత్ప్రకాశమా
న విచికలమ్ముల వోలెఁ దెలిసొప్పల నీనుచున్న దమ్మెడన్.

ఆ రమణీయతార హృదయంబునఁ గోరిక లెన్ని యున్నవో
భారము లైన మోహములు, ప్రేమ చకితమ్ములు, కాంతితోడ వి
స్ఫారక దిక్కు దిక్కుల నొయారముగాఁ దిలకించు నేది యో
జారిన వస్తువున్ వెదకు నంగతిఁ, జీకటి చీలి సోవగన్.

ఆ తారా రమణీలలామ, మధురంబై మోహ రాగాంచితం
బై తీక్ష్ణంబయి, తీవ్రభావ చలితంబై. మొప్పు దృష్టిన్ నిశీ
భీతిప్రాపక తామసీ పటలమున్ భిన్నంబుగాఁ జేయుచున్
జ్యోతిస్సంపద నిండఁ గన్గొనియె విద్యుద్వేగ మేపారఁగన్.

సుస్థిరసుఖ సమాశ్లేషమున్ జూరగొన్న
లోకములు నెన్ని ప్రాణులు లోకములకు
తోడుగుచుండెరో లెక్కింపఁ దరమె మనకు
ప్రకృతికిన్ విరుద్ధము మానవప్రవృత్తి.

నిమురించు నిల్లాలి యెదప్రక్క గుప్తమా
పుస్తె లే త్రెంచుక పోవువారు.
ఉపభర్త కౌగిలి నుండఁగాఁ బసిబిడ్డ
కునుకు వీడినఁ బీక కోయువారు,
అనుమాన పీడితులై, మానవతి యైన
సతిని దుర్మార్గులై చంపువారు,
బట్ట చాలక సిగ్గుపడుచునే "మగ్గైత్తు
కాను" స్త్రీలఁగని చెరగొనెడు వారు,

తప్పత్రాగి మేను మరచి తాండవించు
వారు, చాటితో పిడి చేయు వారు, కపట
వేషధారులు, నా రాత్రి వేళయందు
నొద రెందరో పడిరామె దృష్టియందు.

కదలి పోయినట్టి కష్టమయ స్వప్న
గాథ లేవొ కనులఁ గట్టినట్లు
భయము చెంది, పుడమి వైపు చూచుట మాని
కనులఁ ద్రిప్పె స్వర్గమునకు నామె.

పారిజాత లతాంత వాసనా బంధుర
పథములన్ గీతికల్ పాడువారు,
కల్పవృక్షచ్ఛాయఁ గమలనాభునిఁ గూర్చి
సంతోషమునఁ బూజ సలుపువారు,
నందన వనవాటి యందుఁ బురాణమ్ము
లాలించుచున్ ముదం బందువారు,
గంగా తరంగ సంఘములందు రాయంచ
లట్లు తేలుచు నీదులాడువారు,

భక్తిపరవశులై తాండవం బొనర్చు
వారు, వీఁ గీతంబులు పాడువారు,
సర్వ సమ మత బుద్ధు లుత్సాహపూరి
తాత్ములున్ గనిపించినా రామెకచట.

అమ్మహానంద దృశ్యమ్ము లందుఁ గూడ
మనసు లేదయ్యె నామెకు; మఱపురాని
పూర్వజన్మపుఁ బ్రేమలు ఫుల్లకుసుమ
దళములై తోఁచె నామె కన్నులకు ముందు.

ఆ యెలమిన్కు తారక
        దిగంతమునుండి యొకింత లేచి, యు
మ్మా యని పిల్చె, నా పిలుపు
        నందలి తీవ్రత యేమొ, చీకటుల్
పోయి నభంబునన్ వెలుగు
        ప్రోవులు నిండె క్షణమ్ము మాత్రమే;
వాయువు క్రొత్త మల్లియల
        వాసన నిండఁగ వీచె గప్పునన్.

తారకా లోకమున కలంకార మైన
వెలుగు వెల్లువల్ కురిపించు తళుకుతార
స్రుమని కాంతిఁ జిమ్ముచు జారిపోయి
యలఁతి పసిచుక్కతోడ నైక్యమ్ము పొందె.

# భిక్షావతి :: లఘు టీక

౧

క్షున్నివారణోచ్ఛోకము : ఆకలిని బాపుకొనుట యనే దుఃఖమే

జన్మసిద్ధి : పుట్టినయోగము

దళితములు : భేదింపబడినవి

స్నిగ్ధమతుల్ : కరుణగలవారు

అలదురు : దుఃఖించు

భవము : పుట్టుక

విజ్ఞులు : తెలిసినవారు

అంగద : ఆకలి

పిచ్చలింప : అతిశయింప; ఎక్కువకాగా

ఆతపము : ఎండ; వేడి

ఉత్ఫుల్లము : బాగుగావిడినది

అక్కటికము : కరుణ

మృగతృష్ణ : ఎండమావులు

అవధి : మేర

ఆవసథము : గృహము

భూయిష్ఠము : ఎక్కువగా నిండియున్నది

సోదర్యము : తోడబుట్టుతనము

కవోష్ణము : ఇంచుక వేడి

ఘస్రాంతము : దినాంతము; సంజ

౨

జృంభ : వికాసము

ఆవిద్ధము : చక్కగా తొలుచబడినది

ఆవిష్కృతము : ప్రకటితము

విశ్వస్త : విధవ

ప్రత్యహము : ప్రతిదినము

మార్ద్వీకము : ఇప్పపూదేనె

౩

దరిద్రాణ : లేని

నిద్రాణతన్ : నిదురలో

అవగుంఠనము : ముసుగు

నృశంసుడు : క్రూరుడు

ఉద్ధతము : గర్వోన్నతమైనది

ఆభీలము : భయంకరము

వైయాత్యము : దిట్టతనము

ఆత్మావనము : స్వీయరక్షణము

ఔత్సుక్యమై : చేయబూనినదై

దృష్టము : చూడబడినది

౪

సూచీ కోణాంచల భేద్యగాఢములు : సూదిమొనతో పొడువదగినంత దట్టమైనవి

నీరంధ్రము : సందు లేనిది
కకుబంతము : దిగంతము
అవిలంబితము : వడిగలది
ప్రస్థానము : ప్రయాణము
నిష్ఠ్యూతము : త్రోయబడినది
రంహశ్శక్తి : వేగముగల బలము
చామీకరము : బంగారు
చంచల : మెరుపు
ఉద్ధూతము : కదలింపబడినది
నిర్ఘాతము : పిడుగు
నిర్హ్రాదము : మ్రోంత
అదృష్టశక్తి : చూడబడనిశక్తి

యవనిక : తెర
ఉపలము : రాయి
శీకరము : తుంపర

కిల్బిషము : పాపము
భేషజము : పైపై వేషము (మందు)
సామ్యపథము : సమత్వముగలదారి

ఠ

దువ్వలువ : వెలగలవస్త్రము
స్వర్ణోపనయనములు : బంగారుకళ్లజోడు
సంస్కార రహితము : చక్క చేయబడనిది
ఉదుటు : వడి
బెట్టిదముగ : గట్టిగా

న

నులియుట : సలుగు
నిలింపవిలాసిని : దేవతాసుందరి
విచికిలము : మల్లె
త్రప : సిగ్గు
ప్రవృత్తి : ప్రవర్తనము
ఫుల్లము : వికసించినది
అలతి : అల్పము

# భి క్షా వ తి :: ప్ర శ్నా వ ళి

1. 'భిక్షావతి' యను పదప్రయోగము "మానవతి" పదప్రయోగము వంటిదేనా ?
"భిక్షావతి" కావ్యనామము సమర్థించుము.
2. సృష్టి, స్థితి లయములకు మానవధర్మమే మూలమని కవి యుద్దేశమా? ఎట్లు?
3. నేటి సాంఘిక పరిస్థితుల ప్రతిబింబమే "భిక్షావతి". నిరూపించుము.
4. ఈ క్రింది ప్రయోగము లెట్లు సమర్థింతువు.
"ప్రకాశి"; గులాబీకుసుమము; నిరంతర ఘాంఘాం టకుటికే కణక్వణన శబ్దంబుల్; కాణి.
5 "భిక్షావతి" పాత్రపోషణము సోదాహరణముగ వివరింపుము.

# BHIKSHAVATHI

BY VAJJHALA KALIDAS

PRICE

1-8-0

PRINTED AT

MODEL STATIONERY & PRINTING WORKS

SAKCHI JAMSHEDPUR.

FOR COPIES

V. KALIDAS

Editor 'PRAVASI'

JAMSHEDPUR

( BIHAR )